

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 21 | మే | 2025 | పేజీలు : 19




# ఉప్పొంగిన భక్తి భావం

నేత్ర పర్వంగా 6వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి

మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 20 మేజర్ న్యూస్: భక్తి భావం ఉట్టి పడింది ప్రకాశవంతమైన దేవీ ఆరాధనకు కేంద్రంగా నిలిచిన సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవం 6వ రోజు నేడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హారతి కార్యక్రమంలో పాల్గొని మిగతా 2లో..

## మూడు నెలల బియ్యం
# ఒకే సారి

రేషన్ డీలర్ల ద్వారా పంపిణీకి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతుంది

జూన్ లో మూడు నెలల కోటా పంపిణీ పై కసరత్తు

ఇప్పటికే డీలర్ల తో సమావేశం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 20, మేజర్ న్యూస్, మూడు నెలల బియ్యం ఒకే సారి డీలర్ల ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. జూన్ 1 న డీలర్ల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలల బియ్యం పంపిణీకి అధికార యంత్రాంగం సన్నద్ధం మవుతుంది. పేదలకు రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ చేస్తుండగా జూన్ లో మాత్రం ఒకేసారి మూడు నెలల కోటా అందించ నున్నారు. జూన్, జూలై, ఆగస్టు నెలల బియ్యం మం దుగానే లబ్దిదారులకు అందించాలని మిగతా 2లో..

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

డిసిఓ వాల్య నాయక్

పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

సూర్య కథనానికి స్పందన



6 లో

# ఆరవ రోజు... అదే రద్దీ...



పుష్కర పుణ్య స్నానాల కోసం తరలివస్తున్న భక్తులు

భక్తులతో కిక్కిరిసిన గోదావరి పరిసరాలు

సరస్వతి పుష్కర ఘాట్ వద్ద భక్తుల ప్రత్యేక పూజలు పిండ ప్రదానాలు

కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి

హైకోర్టు న్యాయమూర్తి సృజన

పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ

5 లో

## మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నం సస్పెండ్

ఉత్తర్వులు జారీ చేసిన సిపి సన్ ప్రీత్ సింగ్




2 లో

## అద్భుత నిర్మాణం కోటగుళ్ళ ఆలయం

ఆలయ శిల్ప సంపద భావితరాలకు అందించాలి

తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి

ఆలయ సందర్శన స్వామివారికి ప్రత్యేక పూజలు



6 లో

## పెళ్ళింట్లో చావుడప్పు...!!

మొన్న పెళ్లి...!

ఈ..రోజు మరణం...!

రిసెప్షన్ ఏర్పాట్లలో ఉండగా పెళ్ళికొడుకును కాటేసిన కరెంట్



2 లో

# మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ జె. వెంకట రత్నం సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన సిపి సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్ సూర్య: ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించి నందుకు అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ ను మంగళవారం సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పెళ్ళింట్లో చావుడప్పు...!




మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి,మే 20, మేజర్ న్యూస్ (సూర్య): 18వతేదీన అంగరంగ వైభవంగా వధువు ఇంట్లో విజయవాడలో వివాహం జరిగింది. కళ్యాణవేడుక, అప్పగింతలు అన్ని పూర్తి చేసుకొని నిన్న తెల్లవారు జామున వరుడు సతీ సమేతంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కోడిపుంజులతండా లోని తమ ఇంటికి చేరుకున్నాడు. మంగళవారం రిసెప్షన్ ఉండడంతో బంధు మిత్రులందరికీ విందుబోజనాల ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. అంతలోనే పెనువిషాదం చోటుచేసుకుంది.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజుల తండాలో విద్యుత్ షాక్తో నవవరుడు మృతిచెందగా ఈ..హటాత్ సంఘటనతో వధువు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కోడి పుంజుల తండా వాసి ఇస్లావత్ నరేష్ కు, విజయవాడకు చెందిన జాహ్నవితో ఈనెల 18న విజయవాడలో వివాహం జరిగింది.నిన్న నూతన జంట వరుడి స్వగ్రామానికి చేరుకున్నారు. మంగళవారం వరుడి ఇంట్లో రిసెప్షన్ జరగాల్సి ఉండగా ఉదయం ఇంట్లోని బోరు మోటరు కోసం విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా నూతన వరుడు నరేష్ కు షాక్ తగిలింది.దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు. జాహ్నవి కూడా అస్వస్థతకు గురయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పెండ్లివేడుక సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాలతో ఉన్నసమయంలో ఈ ఘటన చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఐకెపి కొనుగోలు కేంద్రం దాడి ఘటన పై పోలీసుల విచారణ

### దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు



గణపురం మే 20 మేజర్ న్యూస్ సూర్య: బుర్ర కాయలగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం జరిగిన దాడి ఘటనపై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం విచారణ చేపట్టారు. దాడి జరిగిన సమయంలో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మహిళలు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవ జరిగిన తీరుపై ఆరా తీశారు సోమవారం జరిగిన దాడి సంఘటనపై బాధితుల నుండి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మహిళా సమాఖ్య ఏపీఎం ఇమామ్, సిసి బాబాలను పిలిపించి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎస్ఐ సూచించారు.

# మూడు నెలల బియ్యం ఒకే సారి

మొదటి పేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన బియ్యం పంపిణీ చేయాల్సిన క్రమంలో అధికారులు, డీలర్లు సమాలోచనలు చేస్తున్నారు. రేషన్ దుకాణాల్లో నెలకు సరిపోయే అన్ని సరకులు మాత్రమే నిల్వ చేసే అవకాశాలు ఉన్న క్రమంలో మూడు నెల కు సంబంధించిన బియ్యం ఎలా పంపిణీ చేయాలి ఎక్కడ నిల్వ ఉండాలి ... పంపిణీ ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అంశాల పై అధికారులు డీలర్ల తో సమాలోచ చేస్తున్నారు. ప్రతి నెల మాదిరిగానే బియ్యం సరఫరా చేసి ప్రజలకు పంపిణీ ప్రారంభించే సమయానికి మిగితా రెండు నెలల బియ్యం నిల్వలు కూడా ఆయా రేషన్ దుకాణాలకు ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసింది. బియ్యం నిల్వ చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతా యని డీలర్లు అధికారుల దృష్టికి తీసుక వెళ్లగా సరఫరా అంతా ఏకకాలంలో



జరగదని, బియ్యం లబ్దిదారులకు పంపిణీ త్వరితగతిన చేస్తున్న క్రమంలో ఆ నిల్వలు తగ్గిన సమయంలో మరి కొంత నిల్వలు అందచేస్తామని తెలిపినట్లు డిలర్లు తెలిపారు.

# ఉప్పొంగిన భక్తి భావం

మొదటి పేజీ తరువాయి..

సరస్వతి అమ్మవారి హారతిని వీక్షించి దివ్యదర్శనం పొందారు. సరస్వతి అమ్మవారికి రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక హారతి, ధార్మిక ఉత్సవాలు సమాజంలో సానుకూల చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. నేటితో సరస్వతి పుష్కరాలు ప్రారభమై ఆరు రోజులు అయ్యిందని, ప్రతి రోజు లక్షలాది మంది పుష్కర స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని తెలిపారు. గత 6 రోజులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లు పుష్కరాల ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారనీ ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న 6 రోజులు చాలా ముఖ్యమని భక్తులు రద్దీ పెరిగే ఆవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ డిజి శివధర్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు, తల్లిదండ్రులు, ఎస్పి కిరణ్ ఖరే,



తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై అధికారుల ప్రత్యేక దృష్టి

### ఎప్పటికప్పుడు చెత్త తరలింపు

### రోడ్ల వెంట దుమ్ము లేవకుండా నీటిని చల్లుతున్న సిబ్బంది



కాళేశ్వరం మే 20 మేజర్ న్యూస్ సూర్య: సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం తో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో ఎలాంటి చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా చెత్త ప్లాస్టిక్ ను తరలిస్తున్నారు. ప్రధాన రహదారుల వెంట దుమ్ము దూళి లేవకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటిని





చల్లుతున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలిస్తున్నారు.





## ఈ నెల 31 లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 20, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 31 లోగా జిల్లా జల్ శక్తి అభియాన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జల్ శక్తి అభియాన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో జల సంరక్షణ, వర్షపు నీటి పెంపుదలకు ఊట చెరువులు, కందకాలు, చెక్ డ్యామ్ పనుల్లో భాగంగా చిన్న, సన్నకారు రైతుల పొలంలో పంట కుంటలు, ఊట కుంటల తవ్వకం, నదీ పరీవాహక ప్రాంతాల్లో చెక్ డ్యాం నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణలో చెరువుల పూడిక తీయడం, కాలువల పూడిక తీయడం, బోర్ వెల్స్, రింగ్ ట్రెంచ్ లు, రిచార్జ్ పిట్ ల నిర్మాణ పనులపై పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా ₹జల్ శక్తి అభియాన్ పోర్టల్ నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా పనుల చిత్రాలను కూడా స్పష్టంగా ఈ నెల 31లోగా నమోదు చేయాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురి షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖ అధికారులు, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



మల్హార్, మే 20 మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పుల వలన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి అన్నారు. మంగళవారం తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల తాడిచెర్ల పాత గ్రామపంచాయతీ ఆవరణంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఓసి బ్లాస్టింగ్ జోన్ దగ్గరగా ఉండి నివసిస్తున్న గ్రామస్తులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ కేసరపు రవి పిలుపు మేరకు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలేటి శ్రీనివాస్, ఇందారపు ప్రవీణ్ , ఇందారపు సరీన్, తాండ్ర మార్కు, ఆర్ని ఉదయ్, రామిడి రాజసమయ్య, రామిడి శ్రీకాంత్ , దేవర రమేష్, బీర్నేని దుర్గాప్రసాద్ ఖమ్మంపల్లి పర్వతాలు , మెరుగు ఆగయ్య , గట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### గూడేపల్లిలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్

రేగొండ,మే 20, మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు, దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు కోరుకున్నారు.



భూపాల పల్లి నియోజకవర్గం రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు,జంట నాగులు,శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్చక బృందం పూర్ణ కుంభం, మేళా తాళాలతో స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గూడెపల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం



పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, నాయినేని సంపత్ రావు, లింగంపల్లి తిరుపతి రావు,ప్రసాద్ రావు పలువురు జిల్లా మండల నేతలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.



# అమరుడు చందు కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలి

### మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### అంబేద్కర్ చిత్రపటాన్ని అందించిన న్యాయవాది కలకోటి మహేందర్

కన్నాయిగూడెం, మే 20(మేజర్ న్యూస్ సూర్య): మంగళవారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన సాధన పల్లి రవి అలియాస్ చందును ఇటీవల కర్రెగుటల్లో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట అత్యంత పాశవికంగా ఎన్ కౌంటర్ చేయడం జరిగింది. వారి కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్న న్యాయవాది కలకోటి మహేందర్ మంగళవారం రోజున రవి స్వగ్రామమైన ఏటూరుకు వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళి అర్పించి మానవతా దృక్పథంతో 5వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా కలకోటి మహేందర్ మాట్లాడుతూ ఇటీవల శత్రు దేశమైన పాకిస్తానుతో యుద్ధం చేసిన కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి యుద్ధాన్ని విరమించారు. కానీ మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ ఎన్ కౌంటర్ చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు యువత మావోయిజం వైపు కాకుండా ప్రజాస్వామ్య బద్ధమైన అంబేద్కర్ ఇజం వైపు పయనించి సామాజిక ఆర్థిక రాజకీయపరమైన సమస్యలపై ప్రజాస్వామ్య యుతంగా ప్రజల్లో ఉండి పోరాటం చేయాలని అన్నారు. అనంతరం




కామ్రేడ్ చందు తల్లి అన్నపూర్ణ కు అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అమరుడు చందు తల్లి సాధనపల్లి అన్నపూర్ణ, అన్న సాధనపల్లి రాజు, మేనత్తలు భాగ్య, రాజేశ్వరి, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, రచయిత వెంకట్ పెరమళ్ళ, రాష్ట్ర కళా నాయకులు గోల్కొండ బుచ్చన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజి ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సీపీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరంకు వెళ్తు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధి గృహంకు చేరుకున్న తెలంగాణ ఇంటెలిజెన్స్ డిజిపి శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసు కొని మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై ముచ్చటించు కున్నారు.





భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం

# వేగవంతం చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

స్టేషన్ ఘనపూర్, మే 20, మేజర్ న్యూస్(సూర్య): భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ భూ భారతి,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక ఉప కలెక్టర్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి మాడ్యూల్ లో వచ్చిన వివిధ భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి తగు సూచనలు చేశారు.ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్ లలోని సమస్యల పరిష్కారం దిశగా క్షుణ్ణంగా చర్చించారు. రెవెన్యూ సదస్సుల్లో అలాగే ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయానికి కలిపి ఇప్పటివరకు మొత్తం (1900) దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,మోసిన్, సదానందం,సరస్వతి,వివిధ మండలాల తహసీల్దార్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్ సూర్య: వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ. 7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటివరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి, పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకుల వారీగా అందించిన రుణాలు, ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక, తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వార్షిక రుణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలని తెలిపారు. జిల్లా ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మేన శ్రీను మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ. తానియా, జిడబ్ల్యుఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (54) మందికి రూపాయలు 1.75/- కోట్లు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 04 మందికి రూపాయలు 14.65/- లక్షలు, మొత్తం 1.89- కోట్ల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (58) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ రాయితీ మంజూరు చేయడం జరిగిందన్నారు.తెలంగాణ ఐ పాస్ ద్వారా (28) యూనిట్లుకి, 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు .పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్‌లో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు , లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 20, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ హాజరై ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉన్నతమైన, ఆదర్శవంతమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించ వచ్చన్నారు. శిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలను తెలియజేస్తాయని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తోన్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల



సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం, కోర్సు ఇన్చార్జులు మల్లికార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరవ రోజు... అదే రద్దీ..




భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 20 మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరంలో ఆరవ రోజు మంగళవారం పుష్కర స్నానాలకు భక్తులు తరలివచ్చారు. తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి,హైకోర్టు న్యాయమూర్తి సృజన లు సరస్వతి పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు తరలివచ్చారు. మంగళవారం తెల్లవారుజామునుండి భక్తులు సరస్వతి ఘాటు వద్దకు చేరుకొని స్నానాలు చేసిన అనంతరం సరస్వతి మాతకు పూజలు నిర్వహించి పెద్దలకు పిండ ప్రదానాలు చేశారు. అనంతరం క్యూ లైన్ ద్వారా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా



ఏర్పాట్లు చేశారు.







## ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలు కు పకడ్బందీ చర్యలు

**-గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం చాల ఉపయోగపడుతుంది**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 20,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రమిశ్రా, డిఎఫ్ఓ విశాల్,సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇందిర సౌర గిరి జల వికాసం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాలని, అటవీ భూముల పరిరక్షణ



కృషి చేస్తూ అందరూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఆసక్తి కలిగిన ట్రైబల్ రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు.ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ట్రైబల్ రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు, మండలాలలో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేసిరామ్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, హార్టికల్చర్ మరియాన్న, ఐటిడిఏ అధికారులు రాజ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయం నుండి ఘాట్ వరకు ఎలక్ట్రిక్ వాహనం ఏర్పాటు


కాళేశ్వరం మే 20 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో మంగళవారం దేవాలయం నుండి సరస్వతి ఘాట్ వరకు ఉచిత ఎలక్ట్రిక్ వాహనం ఏర్పాటు చేశారు. ఎలక్ట్రిక్ వాహనం ఏర్పాటుతో భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అద్భుత నిర్మాణం కోటగుళ్ల ఆలయం

**ఆలయ శిల్ప సంపద భావితరాలకు అందించాలి**

**తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి**

**ఆలయ సందర్శన స్వామివారికి ప్రత్యేక పూజలు**




గణపురం రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతమని తెలంగాణ స్టేట్ ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం ఆయన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఘన స్వాగతం పలికారు. మొదట గణపతి, నందీశ్వర గణపేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ పక్షాన శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప శిల్ప సంపదని పోలిన విధంగా కోటగుళ్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తను వరంగల్ లో పని చేసిన సమయంలో ఎప్పుడు ఇక్కడికి రాలేదని ఈ ఆలయంలో పూజలు



జరుగుతున్న విషయం తమకు తెలియదన్నారు. మొట్టమొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని ఇక్కడి వాతావరణం తనకెంతో నచ్చిందని అన్నారు. కాటేశ్వరాలయం నందిమండపం నాట్య మండపాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపారు. అనంతరం హరిత అతిథి గృహం ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను పరిశీలించారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తారని అన్నారు. ఆయన వెంట చిట్యాల సిఐ మల్లేష్,



భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.





## హజ్రత్ సైలాని బాబా గంధము ఉర్సు జాతర

## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



దామెర, మే 20, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలాని బాబా దర్గాలో నేడు జరిగే గంధం జాతర ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**డిసిఓ వాల్య నాయక్**

**పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య**

**సూర్య కథనానికి స్పందన**

మల్హార్, 20 మేజర్ న్యూస్ సూర్య : వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిల్వలు, కొనుగోళ్ల జాప్యం అనే సూర్య పత్రిక కథనాలకు జిల్లా సహకార అధికారులు స్పందించారు. మంగళవారం తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య తో కలిసి మండలంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాడిచెర్ల, మల్లారం, కొయ్యూరు, కొండంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి సమస్య రాకుండా ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలు, గన్ని బ్యాగులు హమాలీల కొరత లేకుండా చూస్తామని అన్నారు. వేగంగా కాంటాలు పెట్టి




ధాన్యం తరలింపుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సోసైటీ డిఎం రాములు,రైతులు పాల్గొన్నారు.

# పోలీసులకు పట్టుబడిన 856 కిలోల గంజాయి దగ్ధం



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 20, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టుబడిన సుమారు 4కోట్ల 28లక్షలు27వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్





జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తో పాటు అడిషనల్ డీసీపీ రవి,ఏసీపీ డేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.

# రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తిచేయాలి

### గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ

### నర్సరీ, సెగ్రెగేషన్ షెడ్ల పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

పాలకుర్తి, మే 20, మేజర్ న్యూస్ సూర్య: రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులపై వివరాలను అడిగి తెలుసుకొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే పూర్తి చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్



లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను నిశితంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద పశువుల కొట్టం, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం స్థానిక



మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయతీని సందర్శించి వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను సందర్శించి, పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలోని మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీలో ప్రైమరీ బెడ్లను ఏర్పాటు చేసి వంద శాతం మొక్కలు బతికేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఓ వసంత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఎంపిడిఓ రాములు, ఇతర సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో రెండు కృత్రిమ కాళ్లు అమరిక



స్టేషన్ ఘనపూర్,మే20,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన సంబారి శ్రీనివాస్గత సంవత్సరం స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ లో రైలు నుంచి జారిపడి రెండు కాళ్లు పోగొట్టుకున్నారు.ఈ విషయంపై బాధిత కుటుంబ సభ్యులు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డాక్టర్ కడియం కావ్యను కలువగా ‘ఆర్టిఫిషియల్ ఇన్స్టా లింబ్స్ ఇన్స్టాల్, ‘కృత్రిమ అవయవ రెండు కాళ్ల అమరికకు తన ఎంపీ నిధుల నుంచి 1,86,000 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగింది.ఈ నిధులను అందించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనవంతు సహకారం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని బాధితుడు శ్రీనివాస్ అతని భార్య వనిత,కుమారుడు అజయ్, బాధితుని సోదరుడు సంబారి సత్యనారాయణతో పాటు వీరికి సహకారం అందించినటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అంబటి కిషన్ రాజు , పద్మశాలి సంఘ సభ్యులు వేళ్ళ సురేందర్, కూరపాటి కృష్ణమూర్తి, మామిడాల వెంకటేశ్వర్లు, పేరాల శంకర్, మాజీ జెడ్పిటిసి స్వామి నాయక్ ,స్థానిక నాయకుడు రేండ్ల సోమయ్య సోమవారం సాయంత్రం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎంపీ,ఎమ్మెల్యేలకు రుణపడి ఉంటామని శ్రీనివాస్ తోపాటు అతని కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# హనుమాన్ భక్తుల శోభాయాత్ర



చిట్యాల, మే 20 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో హనుమాన్ మాల ధారణ వేసుకున్న శ్రీ ప్రసన్నాంజనేయ భక్తులు మంగళవారం మండల కేంద్రంలో చింతలపల్లి, చిట్యాల, రాంనగర్ కాలనీలో శోభా యాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ భక్యులు శ్రీ రామ నామ స్మరణతో ఉదయం 4.30 గంటలకు ప్రారంభమై చింతల్లపల్లి ఇ ఔక్కొప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై న శోభయాత్ర చిట్యాల చౌరస్తా, చిట్యాల, రాంనగర్ కాలనీ వీధుల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. హనుమాన్ మాల ధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని నగర సంకీర్తన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇనగాల చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### టోర్నమెంట్ ప్రారంభించిన కూడా చైర్మన్ ఇనగాల



నడి కూడ మే 20 మేజర్ న్యూస్ సూర్య:ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది . మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో మొదటి బహుమతి రూ. 20,016/-, రెండవ బహుమతి రూ. 10,016 నగదు బహుమతిని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



### నిరంతరం సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 20మేజర్ న్యూస్ (సూర్య):ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఒ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాల న్నారు.ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు , సానిటేషన్ నిర్వహణ తదితరాంశాలపై కలెక్టర్ తగు



సూచనలు చేశారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.








## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన

తొర్రూర్ మే 20 మేజర్ న్యూస్ సూర్య : కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల అన్ అన్ త్ త్ త్ను ఉపసంహరించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న జరుప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ లు అన్నారు. నేడు తొర్రూర్ లోని పూలే విగ్రహం వద్ద నేడు కార్మికులతో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు . వారు మాట్లాడుతూ కోట్లాదిమంది కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అనేక నివేదికలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. 45 కోట్ల మంది కార్మిక వర్గం హక్కులను హరిస్తూ కార్పొరేట్ బౌల జాతి కంపెనీల లాభాల కోసం నూతన లేబర్ కోల్ తీసుకొచ్చారని ఆరోపించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాల రాస్తున్న మోడీ సర్కార్ పై కార్మిక వర్గం గ్రామీణ ప్రాంత రైతాంగం ఐక్యంగా సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు.ఉపాధి, సామాజిక భద్రత ప్రతి కార్మికుడి హక్కు అని దానిని కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం సంగటితమై ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయటమే జులై 9 దేశవ్యాపిత కార్మిక సార్వత్రిక సమ్మె అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జమ్మల శ్రీను సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్,టియుసిఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న , గుండాల సోమ నరసయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి,మాచర్ల మురళి ధారావత్ వెంకన్న ధారావత్ ఎంకన్న చెడుపల్లి యాకయ్య వీరన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో కాళేశ్వరం


### సాంకేతిక సహాయంతో నిరంతర నిఘా

### కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షణ

### కమాండ్ కంట్రోల్ ను పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరె

### సిబ్బందికి పలు సూచనలు

కాళేశ్వరం మే 20 మేజర్ న్యూస్ సూర్య:సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు.పుష్కరాలు జరిగే ప్రధాన ప్రాంతాలతో పాటు కాళేశ్వరం వచ్చే వివిధ రహదారుల్లో, దేవాలయం, పుష్కర ఘాట్లు, పార్కింగ్ ఏరియాల్లో 220 సీసీ సీసీ కెమెరాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భద్రత కోసం ఐదు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు వీటన్నింటిని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు, అక్కడి నుంచి రాష్ట్ర పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానొంచారుకాళేశ్వరం పీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూడు షిఫ్టుల్లో పోలీసులు పనిచేస్తున్నారు. దీంతో పుష్కరాల్లో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు క్షణాల్లో తెలిసిపోతుంది, సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ పూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి లు పాల్గొన్నారు.



## కాళేశ్వరంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు

# భక్తులకు మెరుగైన వైద్య సేవలు

మహాదేవపూర్ మే 20 మేజర్ న్యూస్ సూర్య;కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు ఈ నెల 15 వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలలో భాగంగా కాళేశ్వరం ప్రాంతానికి విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి ప్రతి రోజూ 24గీ7 మూడు షిఫ్టులలో ఈ ఆరోగ్య కేంద్రాలు నిర్వహించ బడుతూ భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు.



సాధారణ వైద్య పరీక్షలు రక్తపోటు, మధుమేహం, శ్వాస సంబంధిత పరీక్షలు ఫస్ట్ ఎయిడ్ చికిత్సల సౌకర్యాలు కల్పించారు 9 మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయగా అందులో మెయిన్ ఘాట్, విఐపి ఘాట్, టెంట్ సిటీ, తాత్కాలిక బస్ స్టాండ్,పాత బస్ స్టాండ్, హరిత విశ్రాంతి భవనం,సరస్వతి ఘాట్,దేవాలయం వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ముగ్గురు స్పెషలిస్టు వైద్యులతో 24గీ7 వైద్య సేవలు,అందిస్తున్నారు ఒక రిఫరల్ యూనిట్ 6 మంది ఎంజిఎం స్పెషలిస్ట్ వైద్యులు పర్యవేక్షణలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నారు 5 అంబులెన్సులు ఏర్పాటు చేసి అందులో ఒకటి అడ్వాన్సు డ్ లైఫ్ సపోర్ట్ తో ఉండే వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఐదు ద్విచక్ర వాహనాల అంబులెన్లను ఏర్పాటు చేశారు ఓఆర్ఎస్ కిట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అన్ని వైద్య శిభిరాల్లో అందుబాటులో ఉంచారు ప్రతి శిబిరంలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ మరియు ఒక ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తున్నారు స్పెషలిస్టు వైద్యులు 23 మంది,వైద్యులు 10 మంది, ఏ ఎన్ ఎమ్స్, సూపర్ వైజర్స్, ఆశా వర్కర్లు 243 మంది, సపోర్టింగ్ స్టాఫ్ 130 మంది వైద్య సిబ్బంది పుష్కరాలలో విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున భక్తుల ఆరోగ్య పరిరక్షణ



ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఏదేని ఆరోగ్య సమస్యలు వస్తే భక్తులు జాప్యం చేయక సమీపంలోని వైద్య కేంద్రాలను సంప్రదించి తక్షణ వైద్య సేవలు పొందాలని సూచించారు. మొబైల్ బైక్ వాహనాలు ద్వారా భక్తులకు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందిస్తున్నామని ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తరచూ త్రాగాలని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.



## నెలకుర్తి వీరారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి రెడ్యా నాయక్



నర్సింహులపేట మే 20 సూర్య మేజర్ న్యూస్. నెలకుర్తి వీరారెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి రెడ్యా నాయక్ మంగళవారం మండలంలోని జయపురం గ్రామం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నెలకుర్తి నరసింహారెడ్డి అన్న నెలకుర్తి వీరారెడ్డి స్వర్గస్తులైనారు వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్. వారితో పాటు నెలకుర్తి సత్తి రెడ్డి,కసిరెడ్డి లింగారెడ్డి,జంపాల భిక్షం, రావుల శ్రీనివాస్,ఐశాల శ్రీనివాస్,జంపాల వెంకన్న,వీరబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



## రామనామ సంకీర్తనలతో మారుమోగిన వీధులు

టేకుమట్ల మే 20 మేజర్ న్యూస్ సూర్య :జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మాలధారణ వేసిన హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర, నగరన సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్, లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి పట్టాభిషేక ఫోటోని ప్రత్యేక వాహనమంలో ఉంచి, జిల్లేడు పూలదండ, లిల్లీ పూల దండ, బంతిపూల దండ, నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. వాహనానికి హనుమాన్ జెండలు కట్టి, హనుమాన్ భక్తులు గ్రామస్తులు జెండాలను చేతబట్టి టేకుమట్ల రామకృష్ణాపూర్ (టి) గ్రామంలోని వాడవాడలో శ్రీరామ జయరామ అంటు రామనామ హనుమనామ సంకీర్తనలతో తిరిగారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శోభయాత్ర నగర సంకీర్తన తో టేకుమట్ల రామనామ హనుమనామాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఓల్లాల శ్రీనివాస్. విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరరావు, నేరెళ్ల రామకృష్ణ గౌడ్, దాసరి కుమార్, మహేందర్, బుస వెంకటేష్ , గురు స్వామి సీతయ్య, హనుమాన్ భక్తులు కొయ్యల చిరంజీవి, వంగ నరేష్, గుండ వెంకన్న, రావికంటి రంజీత్, ఆడిచెర్ల శంకర్, ఆకుల శశి కుమార్, కొయ్యల రాము, వేణు, తిప్పన వేణి దినేష్, యుగేందర్, శ్రీకాంత్, సరొత్తం , రాములు, బుక్కయ్య, కృతిక్, బన్నీ, పారిజాతం, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతికి పంచముఖ ఆలయం ముస్తాబు



గీసుగొండ మే 20: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం హనుమాన్ జన్మోత్సవ వేడుకలకు ముస్తాబయింది.హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా పంచముఖ ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.గురువారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనునట్లు ఆలయ ధర్మకర్త సీతా ఆనంద్ సా తెలిపారు.గురువారం ఉదయం 3 గంటలకు మంగళ వాయిద్యాలు,సుప్రభాత సేవ,గణపతి పూజ, మూల విరాట్ ఉత్సవ మూర్తులకు పంచామృత, నవరసాభిషేకం.ఉదయం 6 గంటలకు అర్చనలు, తీర్థప్రసాదర వితరణ,8 గంటలకు ఉత్సవమూర్తుల అభిషేకం,9 గంటలకు సహస్రనామార్చన,ఆకు పూజ,సింధూర విలేపనము,మహా నివేదన,10 గంటలకు పల్లకి సేవ,ఊరేగింపు,మహా పూర్ణహృతి ఉంటుందని తెలిపారు. 21వ తేదీన బుధవారం రాత్రి 8 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం ,భజన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



**ఆసియా ఖండంలోనే రెండవ స్థానంగల దేవాలయం**

**పంచ ముఖాలు..పది చేతులతో దర్శనం**

**గురువారం హనుమాన్ జన్మోత్సవం**

**ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు**

**రేపు మాల విరమణ చేయనున్న హనుమాన్ దీక్షా పరులు**



## ఆలయ విశిష్టత

గీసుగొండ మండలంలోని కొనయమాకుల వద్దగల వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని 1992 సంవత్సరంలో శ్రీ సోమ వంశ సహస్రార్జున క్షత్రియ కులంలో జన్మించిన సీతా లక్ష్మణ్ సా - ధర్మపత్ని శకుంతలా భాయి దంపతులు నిర్మించారు.హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో ప్రతిష్టించిన బుద్ధ విగ్రహానికి రూపకల్పన చేసిన శిల్పి గణపతి స్థపతి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మలిచారు.2007 సంవత్సరం నుండి స్వర్గీయ సీతా లక్ష్మణ్ సా కుమారులు సీతా ఆనంద్ సా ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ పంచముఖ ఆలయంలో ప్రతి మంగళవారం,శనివారం హనుమాన్ భక్తులతో విశేష పూజలు అందుకుంటుంది.పంచముఖ ఆంజనేయుడి విగ్రహం ఎదురుగానే సీతా రామ లక్ష్మణ ఆలయాన్ని ఏర్పాటు చేశారు.

## దైవత్వం ఉట్టిపడేలా హనుమాన్ విగ్రహం

తొమ్మిదిన్నర అడుగుల ఎత్తులో నల్లరాతితో మలిచిన పంచముఖ హనుమాన్ విగ్రహం చూస్తే దైవత్వం ఉట్టిపడుతుంది.భక్తులను విశేషంగా ఆకట్టుకుంటు భక్తి పారవశ్యాన్ని నింపుతుంది.ఆంజనేయ స్వామి విగ్రహానికి ఉన్న పంచముఖాలలో తూర్పున కపి ముఖం,దక్షిణం నరసింహ,పశ్చిమాన



గరుడ,ఉత్తరాన వరాహ,పైభాగాన హాయగ్రీవ ముఖాల రూపంలో దర్శనమిస్తాయి.స్వామివారికి ఉన్న పది చేతుల్లో సర్పం,పర్వతం,డాలు,ఖడ్గం, సుందరకాండ పుస్తకం,గదా,నాగల,మరుచెంబు,కపాలదండం,సంజీవని ఆయుధాలతో దర్శనమిస్తారు.

## హనుమాన్ స్వాములకు ప్రత్యేక ఏర్పాట్లు

### ఆలయ ధర్మకర్త - సీతా ఆనంద్ సా

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జన్మోత్సవం కి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త సీతా ఆనంద్ సా తెలిపారు.ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రత్యేక పూజలతో దోషాలు తొలగిపోతాయి

### ఆలయ ప్రధాన అర్చకులు - జాగర్లపూడి అయ్యప్ప శర్మ



పంచముఖ ఆలయంలోని స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని, ఎలాంటి దోషాలు ఉన్న తొలగిపోతాయని ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ తెలిపారు.ప్రతి మంగళవారం,శనివారం అనేకమంది భక్తులు అలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు,అర్చనలు చేస్తుంటారని, ఇక్కడ హనుమాన్ మాలధారణ చేసిన భక్తులు మాల విరమణ వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగిస్తారని తెలిపారు.

# మంతెన శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: చిట్యాల శ్రీనివాస్

కాటారం, మే 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు మంతెన శ్రీనివాస్ కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాలలో విధులు నిర్వహిస్తూ వడదెబ్బతో మృతి చెందడం బాధాకరమని భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గంగారం గ్రామంలో మంతెన శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కర పనులలో ఉన్నత అధికారుల సూచన మేరకు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు చనిపోతే పంచాయతీరాజ్ అధికారులు, ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి 25 లక్షల పరిహారం ప్రకటించాలని , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోకపోతే ధర్మ సమాజ్ పార్టీ పక్షాన ఆందోళన చేస్తామని సందర్భంగా హెచ్చరించారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

సరస్వతి పుష్కరాలలో విధులు నిర్వహిస్తూ మరణించిన మంతెన శ్రీనివాస్ కుటుంబానికి గంగారం కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ రు.10000, తాజా మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి రు. 5000 ఆర్థిక సహాయం అందించి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ లు కోడెల దాము పటేల్, మెండ మల్లేష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# మొబైల్ ఫోన్ ని బాధితుడికి అందజేత

చిట్యాల, మే 20 మేజర్ న్యూస్: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన అచ్చే భాస్కర్ మొబైల్ ఫోను పోగొట్టుకోగా మంగళవారం స్థానిక పోలీసులు బాధితుడికి సెల్ ఫోన్ అందజేశారు. బాధితుడు భాస్కర్ ఇటీవల ఒప్పో మొబైల్ ఇంట్లో నుండి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ని అదిలాబాద్ జిల్లా లో కనుక్కొని అక్కడి నుంచి తెప్పించి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో వాకి టాకీ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్



మహాదేవపూర్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: సరస్వతి పుష్కరాలలో భాగంగా 6వ రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కర ఏర్పాట్లను పరిశీలిస్తూ వాకి టాకీ ద్వారా అధికారులను ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం కాళేశ్వరంలో పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ ను పరిశీలించారు. భక్తుల రద్దీ బస్సుల ఏర్పాటు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.తాత్కాలిక బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు 40 షటిల్ బస్సులును ఉచితంగా నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా బస్సు సర్వీసులను కొనసాగించాలని ఆదేశించారు. బాలింత మహిళలు కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రయాణికులకు బస్సుల సమయ వివరాలను ఎప్పటికప్పుడు మైకు ద్వారా అనౌన్సు చేయాలని ఆదేశించారు.అనంతరం ఆలయంలో భక్తుల రద్దీని పరిశీలించి భక్తులు క్యూ లైన్ లో ఎక్కువ సమయం వేచి చూడకుండా త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు క్యూ లైన్లలో భక్తులను దర్శనానికి అనుమతించాలని తద్వారా రద్దీ నియంత్రణ జరుగుతుందని తెలిపారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ ను పరిశీలించి అక్కడి నుండి హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ వద్దకు చేరుకొని జాయ్ రైడ్స్ కు వచ్చే ప్రయాణికులను జాయ్ రైడ్ గురించి అడిగి తెలుసుకున్నారు.హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ కు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడి నుండి సరస్వతి ఘాట్ చేరుకొని ఘాట్ వద్ద కొనసాగుతున్న పారిశుధ్య పనులు, మంచినీరు సరఫరా, బట్టలు మార్చుకొను గదులను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై భక్తులను ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్ర చేయాలని ఆదేశించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది తో మాట్లాడి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటు ద్వారా గోదావరిలో ప్రయాణం చేసి గోదావరి వరద ప్రవాహం భక్తులకోసం ఏర్పాటు



చేసిన బారికేడింగ్, సంగమంలో గజ ఈత గాళ్ళ పహారాను పరిశీలించారు. సరస్వతి ఘాట్ నుండి గోదావరిలో త్రివేణి సంగమం, గోదావరి నది అవతలి ప్రాంతాలను ఏర్పాట్లును పరిశీలించారు. గోదావరి నీటిలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్ల సేవలను అధినందించారు. భక్తుల సౌకర్యార్థం గోదావరి నది పై భాగంలో సైతం బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం సరస్వతి ఘాట్ లో భక్తుల సూచనల మేరకు సరస్వతి ఘాట్ దిగువ తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాతా శిశు కేంద్రం, షీ గది ప్రారంభం

మహదేవపూర్ మే 20 మేజర్ న్యూస్ సూర్య : కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాలలో ఏర్పాటుచేసిన మాతా శిశు కేంద్రం షి గదిని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మయంగ్ సింగ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్గదర్శనం మేరకు తాత్కాలిక బస్టాండ్ లో మాతా శిశు, షీ రూములు ఏర్పాటు చేశామని అన్నారు సరస్వతి పుష్కరాలకు వచ్చే మహిళలు సౌకర్యార్థం మాతా శిశు కేంద్రం, షీ గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఇందు, ఆషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



చిట్యాల మే 20, మేజర్ న్యూ స్: మండలంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాలలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు శిక్షణను స ద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సకాలంలో హాజరై వృత్తి, బోధన నైపుణ్యం మెరుగు పరచుకొని పిల్లల విద్య అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ నెల 24 వరకు 5 రోజుల పాటు స్థానిక ఉన్నత పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమౌ కొనసాగుతుందని కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారి రఘుపతి తెలిపారు. ఆఈ కార్యక్రమంలో డి ఆర్ పి కుసుమపు కిరణ్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ సదానందం, నాగ రాజు, చక్రపాణి, మహేందర్, అనిల్ కుమార్, శ్రీనివాస్, హరి ప్రసాద్, వీరస్వామి, ఎమ్మార్సీ సిబ్బంది హరీష్, నరేష్, సీఆర్ పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, మే20,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన సీపీఎం గ్రామ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య కుమార్తె శ్రీజ కుమారుడు శ్రీమాన్ ల నూతన వస్త్ర అలంకరణ వేడుకకు మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గొడుగు రాజయ్య, సీపీఎం సీనియర్ జిల్లా నాయకుడు గట్ల కొండల్ రెడ్డి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాపర్తి రాజు,కుర్ర ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం రాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,కొలిపాక సతీష్, దైద ఇలిషన్,నెలమంచ అజయ్ రెడ్డి,జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి చేసిన మాజీ ఎంపీటీసీ పై చర్యలు తీసుకోవాలి



**అకారణంగా దాడికి పాల్పడ్డ సాగర్ పై రౌడీషీట్ ఓపెన్ చేయాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి**

**మహిళా సంఘాల సభ్యులను కలిసిన బిజెపి నేతలు**

గణపురం రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య: ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలపై బుర్రకాయల గూడెం మాజీ ఎంపీటీసీ కాల్యా సాగర్. దాడి చేసి గాయపరిచిన సంఘటనలో నిందితుల్ని కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు లు డిమాండ్ చేశారు. మంగళవారం బుర్రకాయల గూడెం గ్రామంలోని కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను వారు పరామర్శించి దాడి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనజ్యోతి ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల కు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందని. వాళ్ల సెంటర్ లో ధాన్యం కాంటాలు పెడుతున్న క్రమంలో మాజీ ఎంపీటీసీ సాగర్ కుటుంబ సభ్యులు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచారన్నారు. ఈ దాడిలో ఆకుల రేణుక అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారన్నారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ నాన దుర్భాష లాడారని పేర్కొన్నారు. అధికార పార్టీ అండ దండలు చూసుకొని ఎంపిటిసి కుటుంబం బరితెగించి దాడులకు దిగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాజీ ఎంపిటిసి సాగర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుండా గిరి చేస్తున్న సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలన్నారు.

దాడి చేసిన వారందరిని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల న్నారుగత రెండు మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి మహిళలకు న్యాయం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్. మండల నాయకులు సోమ దామోదర్. మాదాసు మొగిలి. ప్రవీణ్. కొనుగోలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## వడదెబ్బతో ఒకరి మృతి

గణపురం మే 20 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన భామండ్లపల్లి కుమారస్వామి (40) మంగళవారం వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న కుమారస్వామి సోమవారం మధ్యాహ్నం సమయంలో బయట పనికి వెళ్లి వచ్చి అలసటకు గురయ్యాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నిద్రకు ఉపక్రమించాడు. మంగళవారం ఉదయం అతడిని లేపే ప్రయత్నం చేయగా కుమారస్వామి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు ఉన్నత స్థాయికి వెళ్ళాలి

**జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్**



గణపురం రూరల్ మే 20 మేజర్ న్యూస్ సూర్య:బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు ఉన్నత స్థాయికి వెళ్ళాలని జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ అన్నారు. మండలం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల తో జిల్లాలో వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను వివిధ మండలాల్లో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్ శిబిరాన్ని జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో మెలకువలు నేర్చుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ కోచ్ రవీందర్ , ఫిజికల్ డైరెక్టర్, పి ఈ టి ప్రెసిడెంట్ ఎస్ రమేష్ పి ఈ టి సెక్రెటరీ ఎస్ సురేష్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# విత్తన ఎరువుల డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలి



చిట్యాల, మే 20 మేజర్ న్యూ స్: మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న విత్తన, ఎరువులు, ఫెర్టిలైజర్స్ దుకాణాల యజమానులు తప్పని సరిగా లైసెన్సులు కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎరువులు, పురుగు మందుల చట్టాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలకు లోబడి విక్రయాలు చేపట్టాలని లేని యెడల సదరు చట్టాలలో పొందు పరిచిన నియమాలనుసారంగా చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. గ్రామాలలో లైసెన్స్ లేకుండా విత్తనాలు ఎరువులు పురుగు మందులు అమ్మకం చేయరాదని, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్ లపై వ్యవసాయ అధికారులతో సర్టిఫై చేయించుకోవాలని సూచించారు డీలర్లు రైతులు కొనుగోలు చేసే సరుకులకు బిల్లులు రసీదులు ఇవ్వాలని బిల్లులు ఇవ్వని వారిపై లైసెన్సులు రద్దు చేస్తామని చెప్పారు. లైసెన్సులు కలిగిన గోడౌన్లను మాత్రమే సరుకులు నిల్వ చేయాలని లేని యెడల సరుకులను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏఈఓ రమణకుమార్, సందీప్, మండలంలోని వివిధ గ్రామాల పురుగు మందుల దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులను, ఆర్డీవోను బదనం చేస్తున్న కిందిస్థాయి అధికారులు

**-కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారులు**

**-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య**

పాలకుర్తి మే 20 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి చౌరస్తాలో విగ్రహం ఏర్పాటు కోసం అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ పిల్లర్స్ విషయంలో స్థానిక అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, జిల్లా అధికారులను, డివిజన్ అధికారులను బదనం చేస్తున్నారని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య అన్నారు.తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం కోసం వేసిన పిల్లర్ను ఆక్రమించి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కోసం అక్రమంగా నిర్మాణం చేస్తున్నప్పటికీ ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ పార్టీ నేతలు విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు కోసం అమరత్వం పొందిన 1200 మంది అమరుల జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్థూపం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తొలగిపోయిందని, దానిని పునర్నిర్మానం చేసేందుకు అధికారులు పిల్లర్ నిర్మించి దానిని పూర్తి చేయకుండా విస్మరించారని గుర్తు చేశారు. అయితే.. ఆ పిల్లర్ను కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు ఆక్రమించారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అమరవీరులను అవమానపరిచి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని, బాపూజీ విగ్రహాన్ని మరోచోట పెట్టాలని డిమాండ్ చేశారు.మేడే అమరవీరుల స్మృతి చిహ్నంగా మేడే గద్దె నిర్మాణం చేశామని, దాని విషయంలో స్థానిక పంచాయతీరాజ్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన తెలిపారు. ఆర్డిఓ ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండానే, ఆయన పేరు చెప్పి తమ పనులు చెక్కపెట్టుకుంటూ అధికార దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. మేడే అమరుల చిహ్నాన్ని తొలగించిన పంచాయతీ సెక్రెటరీ, పాలకుర్తి స్పెషల్ ఆఫీసర్ లు.. అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఇక్కడి అధికారులు, పంచాయతీ కార్యదర్శి పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని పూర్తి చేసి పున ప్రారంభం చేయాలని, పాలకుర్తిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను ఆపకపోతే జిల్లా కలెక్టర్ కు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, గాయాల బాబు, గ్యార రాజు, తూర్పాటి సారయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి బబ్బూరి ఆర్థిక చేయూత

**శ్రీజ వివాహానికి పుస్తెమట్టెలు అందజేసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**



దేవరుప్పుల మే 20 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తలూరి నాగరాజు, రవి ల మేనకోడలు శ్రీజ వివాహానికి ఆర్థిక చేయూతనందించాలనే సేవా భావంతో పుస్తెమట్టెలు అందజేసి అండగా నిలిచిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. బబ్బూరి తరపున పుస్తెమట్టలను మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చింత రవి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ కారుపోతుల బిక్షపతి గాదరి శ్రీకాంత్ గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నుబోయిన దేవరాజు తాళ్లపల్లి రామకృష్ణ దౌపాటి అనిల్ దౌపాటి మల్లయ్య తదితరులు ఉన్నారు.

### కార్మిక వ్యతిరేక విధానాలపై

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**

**సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన**

పాలకుర్తి మే 20 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు అనిచివేసే విధంగా బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు వచ్చిందని ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమర్శించారు.కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కార్పొరేట్ అనుకూల విధానాలు తీసుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా. కార్మికులు ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య,ఏనుగతల వెంకన్న, షేర్ సమ్మయ్య, గాదపాక కుమార్, ఎల్లయ్య, తోటరాజు, దండు కృష్ణ, ఎండి మైబు, ఈ రెంటి నాగన్న, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ



**ఐక్యతతో విజయం సాధిద్దాం.**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలి.**

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రెడ్డి**

**పాలకుర్తి లో మండల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం**

పాలకుర్తి మే 20 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ అని,పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు.పాలకుర్తి మండలంలో రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేయాలి. ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుంది, అని అన్నారు.అంతేకాకుండా, పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి. ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరు,అని వారు అన్నారు.అదేవిదంగా పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలి. పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యం. అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి, అన్నారు.ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలి. కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలి. ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక, ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయం, అని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు గీరగాని కుమారస్వామి, సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కూసా భాస్కర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుద్య భాస్కర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, భూమా రంగయ్య, మాచర్ల పుల్లయ్య, పసులది వెంకటేష్, నారగోని ఎల్లయ్య మరియు పలువురు మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామర్థ్యాల అభివృద్ధి ద్వారా ఉత్తమ ఫలితాల సాధన... ప్రారంభమైన 5 రోజుల ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం..





కేసముద్రం, మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య):ఎఫ్ ఎల్ ఎన్ తో సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు ని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యాశాఖాధి కారులు కాలేరు యాదగిరి, జంగా రూపారాణి అన్నారు. కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2 మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్.ఎల్.ఎన్. 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ శిక్షణను బాగా ఉపయోగించుకొని విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచేలా కృషి చేయాలన్నారు. అనంతరం 158 మంది ఉపాధ్యాయులకు మూడు గదుల్లో మండల రిసోర్సు పర్సన్లు శిక్షణ ఇచ్చారు. మొదటి రోజు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టు లలోని ఎఫ్ఎల్ఎన్ అంశాల పై శిక్షణ ఇచ్చారు. వివిధ కృత్యాలు, పరస్పర చర్చల ద్వారా అర్థవంతమైన శిక్షణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్పి కె.సారంగం, ఎం.ఆర్.పీ. లు గనె యాదగిరి, బొరిగం రాములు, ఏదునూరి అశోక్, ఎన్నం భాస్కర్, వెలమల భాస్కర్, వట్నాల సత్యనారాయణ, మేకల సురేష్ నాయుడు, జి. మోహనకృష్ణ, ఘనపురం కృష్ణ, ఎస్.భాస్కర్, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ ఎస్.కె. ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను భిక్షపతి, సీఆర్పీలు ఎం.డి. సుల్తానా, బండారు స్వాతి, ఇస్సంపల్లి ఉదయ్, చీర మురళి, నేలకొండ నాగవాణి, పులి సరిత, ధారావత్ రవి, నేరెళ్ల పద్మ తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



శాయంపేట, మే 20, మేజర్ న్యూస్ సూర్య : ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ వెండి తెర నటుడు నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు దాసరి నరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక సేవకుడు అమ్మ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటుడిగా, నందమూరి వారసుడిగా జూనియర్ ఎన్టీఆర్ కు దేవుడు ఆశీస్సులతో పాటు సుఖ సంతోషాలతో, ప్రేక్షకుల పాదరభిమానాల పొందుతూ మరి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ల తో పాటు దాసరి విష్ణు, సొల్లేటి సతీష్, ప్రణయ్, సాయి, నాగరాజు, మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు







గూడూరు మే 20 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం రోజున మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదినం సందర్భంగా మండల పార్టీ ఆహ్వానం మేరకు మండల కేంద్రానికి వచ్చేసిన మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కు ఘన స్వాగతం పలికారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం జన్మదిన వేడుకలు కోసం ఏర్పాటు చేసిన స్టేజి పైన జన్మదిన కేక్ కట్ చేసి దాదాపు ఒక వెయ్యి మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి మహమ్మద్ ఖాసిం మండల ప్రెసిడెంట్ వేం వెంకట కృష్ణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, నర్సింహ నాయకు, కటార్సింగ్, అరె వీరన్న, నూకల సురేందర్,చిదురు వెంకన్న,దామరవంచ ఎంపీటీసీ స్వాతిరవి నాయక్, వెంకట్ రెడ్డి, ఊట్ల మాజి సర్పంచ్ సపవాట్ రాజు,కోడి రవి,కో ఆప్షన్ రహీం పాషా, భూక్యా సురేష్, స్టాలిన్ , బాషిపాక నవీన్ కుమార్, బోడ ఎల్లయ్య,మరియు యూత్ నాయకులు మండల పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి

కేసముద్రం,మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య): రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి, ఖర్చులను తగ్గించి ,మంచి దిగుబడులు సాధించాలని పలువురు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.మంగళవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో కల్వల గ్రామం లోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ..తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని, అవసరం మేరకు మందులను పిచికారి చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని,విత్తనాలు పురుగు మందుల, ఎరువుల రసీదులు భద్రపరుచుకోవాలని,సాగునీటిని ఆదా చేసు కోవాలని,పంట మార్పిడి చేసుకోవాలని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని,పచ్చిరొట్ట ఎరువులు, పశువుల పెంట, చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలు వివరించారు.వచ్చే వానకాలం సీజన్ 2025 -26 గాను వివిధ పంటలలో సాగు చేసే వివిధ రకాల విత్తనాలు, మేలైన యాజమాన్య పద్ధతులు,వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగుబడులు పొందాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కె.వి.కె మల్యాల



ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ ఎస్ మాలతి,సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు,కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు, డాక్టర్ క్రాంతి కుమార్, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న,ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు, మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, లావణ్య రాజేందర్, శ్రీనివాస్, రవివర్మ, సాయి చరణ్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి..




**ధర్మారం గ్రామపంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు పల్లెరామన్న**

నడికూడ మే 20 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా నడికూడ మండలం ధర్మారం గ్రామంలో గ్రామపంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ వందల ఏండ్ల నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కట్టు బానిసల్లాగా పనిచేసే విధంగా తీసుకొచ్చారని వెంటనే రద్దు చేయాలని అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చి అనేక ప్రమాదాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టాలని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించకపోతే జులై 9న దేశవ్యాప్త సమ్మె చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకు శిక్షణలు దోహదపడతాయి విద్యాశాఖ అధికారి బిక్షపతి



శాయంపేట, మే 20, మేజర్ న్యూస్ సూర్య :విద్యారంగంలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయ శిక్షణలు దోహద పడతాయని శాయంపేట మండల విద్యాశాఖ అధికారి, శిక్షణ కోర్సు డైరెక్టర్ గడ్డం భిక్షపతి అన్నారు.శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశం లో బిక్షపతి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యా బోధన ను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ప్రతి ఉపాధ్యాయునికి వృత్తి పరమైన శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.దీని ద్వారా విద్యార్థులకు ఉత్తమ భోధన అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణ ఆర్పీలు,ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి రూ 1,11,000విరాళం



పాలకుర్తి మే 20 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి స్వయంబు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ 1,11,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు, పద్మ దంపతులు ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న,ఆలయ పంచాంగ కర్త మత్తగజం నాగరాజు ముఖ్య దేవగిరి అనిల్ కుమార్, కమ్మగాని సతీష్, మేరుగు మధు, సతీష్ మరియు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంపులు



డోర్నకల్ మే20: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 14 రోజుల నుంచి కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు నేటితో ముగియనుంది. సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు క్రీడలు,నృత్యాలు, మార్షల్ ఆర్ట్స్,యోగ, చిత్రలేఖనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్,సైన్స్,స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు బోధించారు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వరి సాగుతో భూగర్భ జలాల క్షీణత... వరికోల్ లో పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు....





నడి కూడ మే 20 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం వరికోల్ గ్రామ రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా"హరికృష్ణ మరియు . గోపిక ఆధ్వర్యంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన ఉద్దేశించి, ముఖ్యంగా మాట్లడటం జరిగింది. రైతులు ముఖ్యంగా యూరియాని తగ్గించి వాడటం పంట మార్పిడి విధానం, చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకత ,రసీదులను భద్ర పర్చడం, అంశాలపై చర్చించారు. యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్ల తత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతా వరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చు. విపత్కర సమయంలో నష్టం వాటిల్లితే ప్రభుత్వాలు ఇచ్చేటువంటి భీమా సాయం పొందాడానికై రసీదులను భధ్రపర్చు కోవాలనీ శాస్త్ర వేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడ%శీ% వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ శాఖ విద్యార్థులు రజిత. మరియు రఘు. వంశీ .అధిక సాంద్రత పత్తి సాగు పైన రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాదారపు. రామకృష్ణ మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ వివేక్ కు వినతి పత్రం అందజేత



కేసముద్రం, మే 20, మేజర్ న్యూస్ (సూర్య): ఏఐసీటీయు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్,జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ..రాష్ట్ర బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని,జూలై 9న జరిగే జాతీయ సమ్మెలోపు సమస్యలను పరిష్కరించాలని వారు పాలకులను కోరారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికులు హమాలీ, రవాణ తదితర కార్మికులందరికీ సంక్షేమ బోర్డు,సమగ్ర చట్టం చేయాలని వారు కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు నెలకు వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. భవన,ఇతర నిర్మాణ కార్మికులు విధి నిర్వహణలో మృతి చెందితే రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్,గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం నెలకు రూ.30 వేల అమలు చేయాలని,విధి నిర్వహణలో మృతి చెందితే సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఢిల్లీ తరహా లో రూ.30 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వము తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఈపీఎఫ్ పెన్షన్ రూ.15వేలు అమలు చేయాలని అన్నారు.పాలకులు పరిష్కరించకపోతే వీటి సాధన కొరకై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామ ని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బొల్లోజు రామ్మోహన చారి , జీలుగుల పుల్లయ్య, బానోత్ ఈసు,బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో..



కేసముద్రం,మే 20 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, తాళ్ళపూసపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ, భారతదేశంపై అమెరికా పన్నుల(సుంకాలు),ఆంక్షలను ఆమోదించిద్దని, పండించిన పంట ఉత్పత్తులకు పెట్టుబడికి 50 శాతం మద్దతు ధర చెల్లించాలని, పార్లమెంట్ లో చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకం సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు రూ.600 వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్,తులసిమొగ్గ శేఖర్,తులసిమొగ్గ వెంకన్న, దొంతరబోయిన సరిత,మల్లెల సుగుణమ్మ, బాద కళావతి, బుద్దారం నర్సమ్మ,గొడుగు మునిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## ఎంఈఓ సునీత రాణి



భీమదేవరపల్లి, మే 20(మేజర్ న్యూస్ సూర్య):పాఠశాల విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఈఓ సునీత రాణి అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆమె ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ సునీత రాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఇద్దరు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, 79 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 20వ తేదీ నుంచి 25 వరకు బోధన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన మండల రిసోర్స్ పర్సన్స్ ల ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ పాఠాలపై, లెర్నింగ్ అవుట్ కమ్స్, లైఫ్ స్కిల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## మీలో ఒక్కడినై నడుస్తా...! మీకు నీడలా నిలుస్తా ..!!

### ...మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

### బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



నెల్లికుదురు మే 20 మేజర్ (న్యూస్) మీలో ఒక్కడినై నడుస్తా మీకు నీడల నిలుస్తానని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యేశంకర్ నాయక్ అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎం కె ఆర్ గార్డెన్స్ లోబానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకలలో శంకర్ నాయక్ సీతామాలక్ష్మి దంపతులు పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలతోకలిసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీచేసిన అభివృద్ధి పనులను ప్రజలందరూ గుర్తుపెట్టుకున్నారనిఏదో మార్పు కోసం తప్పితే కాంగ్రెస్పై ఇష్టంతో గెలుపును ఇవ్వలేదని,త్వరలోనే కాంగ్రెస్ గద్దె దిగుతుందని, తిరిగి ప్రజలందరికీఅందుబాటులోబిఆర్ఎస్ పార్టీ నే ఉంటుందని అన్నారు.తన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులుపరిపాటివెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గొట్టుముక్కల ఆది రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, యూత్ డివిజన్ నాయకులు చిర్రయకాంతం గౌడ్, కొమ్మినేని సందీప్ పటేల్, వీరగాని మల్లేశం గౌడ్, బిక్కు నాయక్, మంద అశోక్, తదితరులు ఉన్నారు.

# ఝాన్సీ రెడ్డి అహంకార మాటలు తగ్గించుకో..



### మాజీ మంత్రి ఎర్రబెల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరిక

### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల మే 20 మేజర్ న్యూస్ (సూర్య):భారత పౌరసత్వం లేని ఎన్నారై ఝాన్సీ రెడ్డి అహంకారపూరిత మాటలు తగ్గించుకోవాలని హెచ్చరించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి పై ఝాన్సీ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇక్కడే పుట్టారని, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతి గడపకి సుపరిచితుడని, మీకు మీ కుటుంబానికి మధ్య మనస్పర్ధాలు ఉంటే మీరు మీరు కూర్చొని మాట్లాడుకోండి, అంతే కానీ నోరు పారేసుకోవడం సబబు కాదని, ఎన్నారై గా ఉండి ఇక్కడ రాజకీయాలు చేయడం తగదని, మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, పౌరసత్వం విషయంలో ఎన్నికల్లో దయాకర్ రావు అడ్డుకున్నారు అంటున్నారు గత 18 నెలల నుండి మీ పార్టీ అధికారంలో ఉంది కదా పౌరసత్వం ఇప్పుడు అడ్డుకున్నది ఎవరని? మరి ఎన్నికల ముందు మొసలి కన్నీరు కార్చి ప్రజల ఓట్లు వేసుకొని ఇప్పుడు ప్రజలని మోసం చేస్తున్న చరిత్ర మీదని, రైతులకు నీళ్ళు ఇవ్వాలని అడిగినందుకా మీ ప్రెస్టేషన్? డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నించినందుకా? స్కిల్ డెవలప్మెంట్ పేరు మీద పాలకుర్తి ప్రజలని మోసం చేసిన మీరా మాట్లాడేది?రానున్న రోజుల్లో దయాకర్ రావుపై అనుచిత వాఖ్యలు చేస్తే పాలకుర్తిలో ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మోడీ పాలనలో ప్రజల హక్కులు కాలరాస్తున్నారు




### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

హనుమకొండ , మే 20, మేజర్ న్యూస్ సూర్య,కేంద్రంలోని నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం గొంతునొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సిపిఐ జిల్లా కేంద్ర శాఖ మహాసభ కు రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ అధ్యక్షత వహించగా కర్రె బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమం మరిచి ప్రజాస్వామ్య గొంతును, ప్రజల గొంతుకను అణిచివేస్తూ కేంద్రం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతున్నదన్నారు. రచయితలను, కవులను, కళాకారులను, విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య మంటగలుపుతున్నారని, కేంద్రంలో జాతీయవాదం పేరుతో హిందుత్వ ఏజెండాతో ముస్లిం, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులపై విషం కక్కుతూ ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్నారని అన్నారు. నిరుద్యోగం, ఆకలి, దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య, వైద్యం అందక ప్రజలు ఆందోళన కు గురవుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. సమావేశంలో డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం ఆదివాసీలను హత్య చేస్తున్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఫాసిస్ట్ చర్యలను మేధావులు, విద్యార్థులు ఐక్యంగా వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, నాయకులు ఏదునూరి వెంకట్రాజం, టి. సుధాకర్, దండు మోహన్, ఎండి ఉస్మాన్ పాషా, తాందూరి గోపి, ఎర్ర నాగరాజు, గిన్నారపు రోహిత్, పి. కిషోర్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్ర శాఖ కార్యదర్శి గా టి. సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఎండి ఉస్మాన్ పాషా, మరో ఐదుగురితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# భీమదేవరపల్లి తహసిల్దార్ బదిలీ

భీమదేవరపల్లి, మే 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి పలువురు తహసిల్దార్లకు స్థానచలనం కల్పించారు. ఈ నేపథ్యంలో భీమదేవరపల్లి తహసిల్దార్ గా పనిచేస్తున్న రోకుల ప్రవీణ్ కుమార్ ను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాయబ్ తహసిల్దార్ సూర్య కు ఇంచార్జ్ ఇచ్చి రిలీవ్ అయ్యారు. దాదాపు 16 నెలల పాటు తహసిల్దార్ గా ప్రవీణ్ కుమార్ ఇక్కడ విధులు నిర్వర్తించారు. ఆయన స్థానంలో ఇటీవల వరంగల్ జిల్లా నుంచి వచ్చిన బి. రాజేష్ భీమదేవరపల్లి తహసిల్దార్ గా నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు.



## నవచేతన బుక్ హౌస్ లో పుస్తక ప్రదర్శన ప్రారంభం




హనుమకొండ , మే 20, మేజర్ న్యూస్ సూర్యహనుమకొండ అశోక కాంప్లెక్స్ లోని నవచేతన బుక్ హౌస్ లో మంగళవారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. వేసవి సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిల్లల పుస్తక ప్రదర్శనను నవచేతన విజ్ఞాన సమితి గవర్నింగ్ బాడీ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, ప్రతి ఒక్కరూ పుస్తకాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు. పుస్తక ప్రదర్శనలో వివిధ రకాల పబ్లిషర్స్, రచయితలు, కవుల పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, అన్ని రకాల పుస్తకాలపై 10 శాతం నుండి 30 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నట్లు తెలిపారు. పుస్తక ప్రదర్శన జూన్ నెల 10 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యాసంస్థలు, మేధావులు, విద్యార్థులు సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, నాయకులు ఏదునూరి వెంకట్రాజం, దండు మోహన్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, పి. కిషోర్ కుమార్, సిబ్బంది రమేష్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నివాళి.

## -మాజీ మంత్రి రెడ్యానాయక్



కురవి,మే 20 మేజర్ న్యూస్ (సూర్య ):మండలం లోని రాజోలు గ్రామానికి చెందిన కురవి తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీస్డబార్డినేట్ పని చేస్తున్న బొడ్డు రాంబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందగా రాంబాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మాజీ మంత్రి డి.ఎస్ .రెడ్యానాయక్ ఆయన వెంట బి.ఆర్.ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట.లాలయ్య,మాజీ సర్పంచ్ షేక్.మస్తాన్, పోతుల రామూర్తి, రాజగోళ్ల.సత్యనారాయణ గుంటక.యాదగిరి,పాశం. వెంకన్న,మేకల. మల్లయ్య,గువ్వ. వీరభద్రం మేకల.కృష్ణ,బుర్ర.జగదీష్,బూర్గుల. వెంకటేష్,వీరన్న నరేష్,కేదాసు. రాంబాబు,కెదాసు .శ్రీనివాస్,బొడ్డు. జాని,బొడ్డు. కృష్ణమూర్తి నల్ల.మహేష్,రాంబాబు కుటుంబ సభ్యులు తదితులున్నారు.

## కన్నుల పండుగ గా హనుమాన్ శోభాయాత్ర





తరిగొప్పుల మే 20 మేజర్ న్యూస్ (సూర్య)డబ్బు చప్పులతో హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ నామస్మరణతో మార్మోగిన పురవీధులు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులుతరిగొప్పుల మండల కేంద్రంలోని జగ్గయ్యపేట కాలనీలో



మంగళ వారం రోజున హనుమాన్ శోభాయాత్ర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు ఆలయంలో అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేసి పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్రను ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు హనుమాన్ భారీ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై హనుమాన్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పురవీధులకూట ర్యాలీగా యువత మహిళలు పెద్ద ఎత్తున రామనామ స్మరణ చేస్తూ భక్తి పాటలతో జెండా చేతుల పట్టుకుని వైభవంగా శోభయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ అభయాంజనేయ స్వామి భక్త బృందం సభ్యులు రవి కుమార్ హరీష్ క్రాంతి రాజు వెంకటేశ్వర్లు చంద్రయ్య కుమార్ బాలకృష్ణ రాజు రవి శేఖర్ రమేష్ రవి రాజు సాంబరాజు రతన్ ఓదెలు మొగిలి అంజయ్య కొమురయ్య సంపత్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకరన్న జన్మదినోత్సవ వేడుకలు...









మహబూబాబాద్ మే 20 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ లో దాదాపు 500 మంది నిరుపేదలకు మహ్మద్ ఫరీద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో టిఆర్ఎస్ యువ నాయకులు యశ్వంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు దుప్పట్లు, పండ్లు అందజేశారు. జిల్లా స్థాయిలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువా, మెమొంటలతో క్యాంప్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సీతా మహాలక్ష్మి దంపతులు సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మానుకోట ప్రజలకు గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న శంకరన్న పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.శంకర్ అన్న మానుకోట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి, ప్రజల అభ్యున్నతి కోసం తన సంకల్పం ఇంకా జన హృదయాల్లో నిలిచి ఉంది కాబట్టే ప్రజలు ఇప్పటికీ తనను తను చేసిన మంచి కార్యక్రమాలను గుర్తుపెట్టుకుని ఆయనను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అశోక్ నాయక్, మహబూబాబాద్ పిఎసిఎస్ చైర్మన్ నాయని రంజిత్ కుమార్, సుధ గాని మురళి, ఎలేందర్, మాజీ సర్పంచ్లు,నాయకులు, శంకరన్న అభిమానులు పాల్గొన్నారు.

## కురవి వీరభద్రస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే.



కురవి,మే 20మేజర్ న్యూస్ (సూర్య ):మండల కేంద్రంలో కొలువై ఉన్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ , పుట్టినరోజు సందర్భంగా మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.అయన వెంట శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతమహాలక్ష్మి,టి యు డ బ్లు జే ఐ జె యు జిల్లా నాయకులు సీనియర్ పాత్రికేయులు ఆవుల యుగేందర్, బి అర్ ఎస్ నాయకులు మురళి, నర్సింగ వెంకన్న, అశోక్, ఆవుల వెంకన్న, బాలు తదితరులు ఉన్నారు.

## నూతన తహసీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు.



కురవి,మే 20 మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల తహిసిల్దార్ గా నూతనంగా వచ్చిన విజయ ని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.మండలంలోని ధాన్యపు కొనుగోలు సెంటర్లలో త్వరితగతిన ధాన్యం బస్తాల తరలింపు జరగాలని, అకాల వర్షాలతో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలుహోతీసుకోవాలని కోరారు. ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న గ్రామ కార్యదర్శి తురక రమేష్ లు పాల్గొన్నారు.

## తోటి ఏఐటీయూసీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దేవరుప్పుల మే 20 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఏఐటీయూసీ కార్మికుడు బోనగిరి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం తోటి ఏఐటీయూసీ కార్మికులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారితో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు గొడిశాల శ్రీనివాస్ గ్రామ అధ్యక్షుడు కారుపోతుల శ్రీను ఉపాధ్యక్షుడు ఉప్పుల అంజయ్య రెడ్డిరాజుల కొండయ్య కారుపోతుల ఉమేష్ చిట్టబోయిన రమేష్ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భీమదేవరపల్లి, మే 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన పోలు ఐలమ్మ రూ.42 వేలు, ముడిదొడ్డి కావేరి రూ.13 వేలు, గుండేటి సునీత రూ.13 వేలు, గుండేటి వికాస్ రూ.14 వేల విలువైన చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి సదానందం, నాయకులు డబ్బా శంకర్, మాచర్ల సదానందం, పచ్చునూరి కరుణాకర్, చిట్టెంపెల్లి వెంకటేష్, చాగంటి వెంకటేశ్వర్లు, ప్రేమలత, సింధు, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ సిబ్బందికి అభినందనలు...





మహబూబాబాద్ మే 20 మేజర్ న్యూస్ (సూర్య)భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్ లో మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ బాధితులు భరోసా సెంటర్ కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు,అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం ని అందించడం జరుగుతుందని తెలిపారు. మూడవ వార్షికోత్సవం సందర్భముగా భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30,000 రూపాయలు ఎస్పీ చేతుల మీదుగా అందించారు.మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా ఎస్పైని, భరోసా స్టాఫ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు, ఎస్ బి సిఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, రూరల్ ఎస్ ఐ దీపికా,భరోసా సెంటర్ ఎస్ ఐ ఝాన్సీ,షీ టీం ఎస్ ఐ సునంద, డిడబ్ల్యు ఓ ధనమ్మ , సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి, షీ టీమ్ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిలువ నీడ లేని నిర్భాగ్యులు...





**గతంలో నలుగురికి పెట్టిన చేయి..**
**కానీ అడిగే చేయి కాదు..**
**కాలం చేసిన భర్త (బంధాలు)**
**అంతిమ కార్యక్రమాలు టెంట్ కిందే...**
**గాలి దుమారం వర్షంలో**
**కూడా టెంట్ వదలని కుటుంబం..**
**రెక్కాడితే కానీ డొక్కాడని బతుకుల మద్యలో**
**సంప్రదాయాన్ని వీడని కుటుంబం..**
**వీధి ఆడిన నాటకంలో**
**చెల్లా చెదురు అయిన కుటుంబం..**
**దీన స్థితి చూసి చలించిపోతున్న గ్రామస్తులు..**

పాలకుర్తి మే 20 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఒకప్పుడు వెలుగు వెలిగిన (యల్, యన్. టైలర్) దార్ల లక్ష్మీ నారాయణ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు.సంప్రదాయాలకు,యోగా కు పెట్టింది పేరు లక్ష్మీనారాయణ డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా మనుషుల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని, వారి జీవితానికి ఒక బాట వేయడానికి ఎంతో ప్రయత్నించేవారు.ఎందరినో తను ఒక పూట తిండి తిని ఇంకో పూట పస్తులుండి కూడా మనుషుల జీవితాల్లో వెలుగు నింపాలని, (తను తినే తిండి ఇంకొరికి పంచి) కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ప్రయత్నించాడు.అలాంటి ఒక సమాజ సేవకుడు గత పది రోజుల క్రితం కాలం చేయడంతో కుటుంబం రోడ్ న పడింది.దహన సంస్కారాలు జరుపుకోని, ఉండడానికి ఎవరు అంగీకరించలేదు.. వారికున్న ఓకే ఒక (ప్లాట్) జాగాలో టెంట్ వేసుకొని చుట్టూ పరదాలు కట్టుకొని కాలం వెళ్లదీస్తూ, సంప్రదాయాలకు కట్టుబడి ఉన్నారు.. రెక్కాడితే కానీ డొక్కాడని బతుకుల మద్యలో సంప్రదాయాన్ని వీడని కుటుంబం రోడ్ మీద ఉంటున్నారు.వర్షాలకు వారు పడుతున్న (ఆ)వేదన చుట్టూ ప్రక్కల వాళ్లను, అది చూసే వారిని కలిచి వేస్తుంది.. ఇల్లు లేదు.. చేతిలో చిల్లి గవ్వ లేదు.. ఏం చేయాలో పాలు పోని స్థితిలో ఆపన్న హస్తం కోసం, ముందుకు వచ్చి సాయం చేసే వారి కోసం ఆ మొత్తం కుటుంబం ఎదురుచూస్తుంది..

# లేబర్ కోడ్ లను రద్దు చేసే దాకా పోరు ఆగదు

### యాదవ విద్యవంతులు రాజ్యాధికారం సాధించేలా ఎదగాలి

### వై ఐ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్



మహబూబాబాద్ మే 20 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు సందకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ హాజరై మాట్లాడుతూ యాదవుల యొక్క రాజకీయ, రాజ్యాధికారం ఎలా సాధించాలి అనే దాని పై యాదవ విద్య వంతులు యాదవ సమాజానికి అవగాహన కలిగించాలని తెలిపారు. వల్లబ కొమురయ్య విగ్రహావిష్కరణ తొర్రూరులో ఏర్పాటు చేయాలని, దీనికిగాను వెయ్యి మంది యాదవులతో ర్యాలీ నిర్వహించాలని, యాదవుల విద్య వంతుల వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీని పూర్తిస్థాయిలో ప్రకటించడం వంటి తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటయ్య యాదవ్, వల్లపు మధుసూదన్ యాదవ్, రాచగొల్ల సత్యం యాదవ్, దూదిమెట్ల మహేందర్ యాదవ్, ఉగ్గుల అశోక్ యాదవ్, చిన్నాల కట్టయ్య యాదవ్, చేపూరి గణేష్ యాదవ్,శ్యామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నారై ఝాన్సీ రెడ్డిపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

### భారత పౌరసత్వం లేని ఝాన్సీ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




దేవరుప్పుల మే 20 మేజర్ న్యూస్ (సూర్య):భారత పౌరసత్వం లేని ఎన్నారై ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతున్నారని ఆమె భారత పౌరురాలు కాదని, పౌరసత్వమే లేదని తక్షణమే ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలలో ఝాన్సీ రెడ్డి పాల్గొంటూ బీఆర్ఎస్ పార్టీకి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైఫిల్ ఫిగర్ నేనే అని బెదిరిస్తూ మసి చేస్తానని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నియోజకవర్గంలో తిరుగుతున్నారని తక్షణమే ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య అనంతోజు కృష్ణమూర్తి కూతాటి నరసింహులు బాషిపాక అబ్బయ్య శీల తిరుమలేష్ నీలారపు వేణు గండిపెల్లి యాకయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ యువజన నాయకులు వంగ అర్జున్ పానుగంటి కృష్ణ గాదరి శ్రీకాంత్ మనోజ్ ఉప్పుల సామ్రాట్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




### జూలై 9న దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధమవుదాం

### కార్మిక సంఘాల నేతల పిలుపు

### వ్యవసాయ మార్కెట్ వద్ద కార్మిక సంఘాల నిరసన...

మహబూబాబాద్ మే 20 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేదాకా కార్మిక వర్గ పోరు ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వరిపెల్లి వెంకన్న, ఐఫ్టియు, టియుసిఐ, జిల్లా అధ్యక్షులు పర్వతం కోటేష్, కొత్తపల్లి రవి, యస్ కే మధార్ లు తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. బడా పెట్టుబడి దారులు కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల సంపదను కూడబెట్టడుతూ,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, భద్రత కల్పించకుండా, హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడమేనా దేశభక్తి అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకుందని విమర్శించారు ఒకవైపు దేశంలో నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ మరోవైపు నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 8 గంటల పని దినాలు అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సిఐటియు, ఏఐటీయూసీ, ఐఫ్టియు, టియుసిఐ, ఐఫ్టియు సంఘాల జిల్లా నాయకులు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, ధార స్నేహాబిందు, తోట శ్రీనివాస్, హలావత్ లింగన్న, లక్ష్మయ్య, సురేష్, మంద శంకర్, వెంకటయ్య, శ్రావణ్, బిల్లకంటి సూర్యం, భాస్కర్ రెడ్డి,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఆత్మకూరు మే 20, మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బజుర్గ్ గ్రామం లో ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అన్నదాతలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల వరంగల్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు వ్యవసాయంలో తక్కువ యూరియాను వాడకం సాగు ఖర్చు తగ్గించుకోవడం అవసరం మేరకు మాత్రమే రసాయనాలను వినియోగించడం. రైతు సోదరులు వినియోగించిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకొని భద్రపరచుకోవడం వలన ఉపయోగాలు పంట మార్పిడి వలన ప్రయోజనాలు వివిధ పంటలలో పోషక యాజమాన్యం సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి రాజు డాక్టర్



కే స్వాతి మండల వ్యవసాయ అధికారి పి యాదగిరి వ్యవసాయ విస్తరణ అధికారి జి ప్రవళిక వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు దేవరాజు హర్షిని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల వినియోగం రైతులకు అవగాహన

భీమదేవరపల్లి, మే 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో ఐపీఎల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ప్రణామ్ కిసాన్ సంఘోస్తి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఐపీఎల్ స్టేట్ మేనేజర్ జాఫర్ మక్బూల్, మండల వ్యవసాయ అధికారిణి పద్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న, రాజు, సౌజన్య, డా. వెంకటేశ్వర్లు, రాంబాబు, నిఖిల్, ప్రణీత్, రైతులు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీలకు సకల సౌకర్యాలు కల్పించాలి

ఆత్మకూరు, మే 20, మేజర్ న్యూస్ (సూర్య):జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు అన్నీ వసతులు కల్పించాలని హన్మకొండ జిల్లా పరిషత్ కార్యనిర్వహ అధికారి ఎం విద్యాలత అన్నారు. మంగళవారం ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను విద్యాలత పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఎండ నుండి రక్షణకు టెంట్లు, ప్రాథమిక వైద్య కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకేట్స్ త్రాగు నీరు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం డ్రైనేజ్ కాలువ చివర నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. అలాగే ఆత్మకూరులో నర్సరీ సందర్శించి మొక్కలను పరిశీలించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని, సమృద్ధిగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపివో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష , గ్రామపంచాయతీ సిబ్బంది రాంబాబు పాల్గొన్నారు.

